# 7వ పఠనము

# ఆత్మ, ప్రాణము మరియు శరీరము

మానవుడు ఆత్మ, ప్రాణము మరియు శరీరమైయున్నాడు. మనము ఈ శరీర భాగములన్నింటిలో వాటి వాటి ఏమిటో తెలుసుకొనవలెను మరియు అవిఎట్లు సంబంధించియున్నవో అర్థము చేసుకొనుట చాలా ప్రాముఖ్యము.

## మానవుని ఆత్మ

"శరీర మూలముగా జన్మించినది శరీరమును ఆత్మ మూలముగా జన్మించినది ఆత్మయునై యుండును" (యోహాను 3:6)

మనుమ శరీరముతో జన్మించినపుడు, మన మానవ ఆత్మ, అన్ని ఆశలకు, సంకల్పములకు ఉపయోగపరముగా ఉండదు. అది ఆత్మీయులుగా చనిపోవును, పనిచేయని స్థితిలో ఉండును. మనము దేవునితో సహవాసము సంభాషణ కలిగియుండలేము. మన మానవ ఆత్మ పనిచేయదు ఎందుకంటే, మనము ఇంకను "ఆత్మయందు" జన్మించలేదు.

యేసు చెప్పెను, "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడు". (యోహాను 3:3)

కాబట్టి, ఈ మానవ ఆత్మ ఏవిధముగాను మనపై ప్రాముఖ్యత చూపదు ఎందుకంటే మనము క్రొత్తగా జన్మించే స్థానమును పొందవలెను. అపుడు మనము ఆయనతో మాట్లాడుగలము, ఆయనకు చెవి యొగ్గ గలము మరియు దేవునిని వ్యక్తిగతముగా తెలుసుకొనగలము. మన శరీరము పరిశుద్ధాత్మ ఆలయములగును ఎందుకంటే దేవుడు మనతో నివసించుచున్నాడు. కాబట్టి మన ఆత్మ అనగా దేవుని ఉన్నాడు (దేవుని మనస్సాక్షి) యైయున్నాడని అర్థము. మన శరీరభాగములలో పరిశుద్ధాత్మ నివసించుట సాధ్యపడును.

## ప్రాణము :-

ఈ ప్రాణము మన జీవితములలో 3 విధములైన స్థానములు కలవు:-

ఎ) మనస్సు - మన ఆలోచన మరియు యేధాశక్తి విధానము

బి) ఉద్రేకతలు - మన మమతలు మరియు అనుభూతులు

సి) చిత్తము - మనము ఏమి చేయుటకు సమర్థత నిర్ణయించుట మరియు తీర్మానించుట.

ఇక్కడ "ఆత్మ"ను "ప్రాణముగా" యేసు తన సంభాషణలలో ఉపయోగించినాడు. మానవ మాత్రుడైన వ్యక్తికి శారీరక భాగము కాదు, ఆ వ్యక్తి ఆలోచనలు కలిగియుండును; అనగా అతని వ్యక్తిత్వము మరియు గుణ లక్షణము. మనము దేవుని ఆత్మలో జన్మించువరకు, మన జీవితములను పాలించును. మన మనస్సుతో అనేకమైన పరిస్థితులకు అలవర్చుకున్నాము. మరియు మనము అనేక ముగింపులోనికివచ్చి, మన ఉద్రేకతలకు లొంగిపోయి, ఆ ఆలోచనలనే మనపై పరిపాలించుట ఆశించుదుము.


## శరీరము :

ఈ భౌతిక శరీరము ఆత్మను ప్రాణమునకు నివాసము కలుగజేసెను. మన ప్రాణములో ఏమైతే నిర్ణయించుకొందుమో వాటిని శరీరములో చేయుదుము. మన శరీరము మన మనస్సులో ఏర్పడు ఆలోచనలకు లోనగును. అపుడు ఉద్రేకతలు వర్ణింపబడి మరియు చిత్తము చేయు తీర్మానములకు అనుగుణముగా జవాబిచ్చును.

మనము తిరిగి జన్మించినపుడు, మన శరీరము పరిశుద్ధాత్మకు నివసించు స్థలమైయుండను. దీని అర్థము ఏమనగా, మనము సంపూర్ణముగా మనము పరిశుద్ధాత్మను సారముగా నడుచుదుము. ఆయన ప్రాణము మన మానవ ఆత్మలోనికి ఊది, సంపూర్ణ నడిపింపు అంతయు మార్చి వేయబడును. ఇపుడు, మన ప్రాణము మరియు శరీరము ఆధీనములో ఉంచబడక, దేవునియందు తిరిగి జన్మించినాము గనుక, మనము దేవుని ఆత్మయందు మన ఆత్మ కలిసిపోయి పనిచేయును.

ఆపై, మన ఆత్మ, సర్వశరీరములో నున్న ఆధీనమంతటిని, ప్రాణము ద్వారా మనస్సునకు, ఉద్రేక్తలకుత, చిత్తమునకు సంకల్పములను నెరవేర్చుటకు చేయును. అటు తరువాత శరీరము ఆత్మచే నడిపింపబడి ప్రాణముచే పని చేయబడి, దేవుని చిత్తమును సంకల్పమును ఎరిగనెరవేర్చును.

"కాగా ఎవడైనను క్రీస్తు యేసనందున్న యెడలత వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదగో క్రొత్తవాయెను" (2 కొరింథీ 5:17)




క్రైస్తవుడు కానివాడు  తిరిగి జన్మించిన క్రైస్తవుడు

## నీ మనస్సు యొక్క ఉజ్జీవము

ఐదుశ్వాసలు (అనగా, అనుభూతి, రుచి, దృష్టి, వాసన మరియు వినుట) ఇవన్నియు మనస్సులోనికి నెట్టుబడి కంప్యూటర్ వలే పని చేయుట మన మనస్సులలో ఏ విధముగా ఆలోచించుదుమో మరియు పని చేయుటకు ఆశించుదుమో, ప్రపంచము చెప్పుచున్నట్లుగా కాక, మనస్సు ఉజ్జీవింపబడునని చెప్పుచున్నది.

"మీరు ఈలోక మర్యాదను అనుసరింపక, మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి". (రోమా 12:2)

నిజమైన క్రైస్తవునిలో దేవుని ఆత్మ మానవుని శరీరములోను మనస్సులో నివసించును. ఏ మనస్సైతే వారివారి ఆత్మీయాభివృద్ధిని కలుగజేయకుండా ఉంటుందో, అదియు దేవుడు ఇష్టప్రకారము కాకపోతే అది అభ్యంతరమగును. మనము తప్పనిసరిగా అవుసరము.

— మన మనస్సులును దేవుని క్రియగా కొరకు సిద్ధపర్చవలెను. (1 పేతురు 1:13)

— క్రీస్తునకు విధేయత చూపుటకు ప్రతి ఆలోచనను బంధించుము (2 కొరింథీ 10:5)

— క్రీస్తు యేసు నందు గల నమ్రత మరియు పవిత ఆరాధన నుండి మన మనస్సులను తొలగిపోనియ్యకుడి (2 కొరింథీ 11:3)

— దైవ చింతనతో ఎల్లప్పుడు మనస్సును నింపుడి (ఫిలిప్పీ 4:8:9, తీతు 2 : 11–14) మరియు దేవుని వాక్యముతో నింపుడి (హెబ్రీ 4:12,13; 2 తిమోతి 3; 16,17)

మరొక మాటలో చెప్పాలంటే, మన మనస్సుకు క్రియలను దేవునికే సమర్పించవలెను (రోమా 12:1) పరిశుద్ధాత్మ మనలో నివసించుచూ, దేవుని మార్గములో నివసించుటకు నేర్పించుము. కాబట్టి మనము దేవునికి విధేయత చూపవలెనో, లేదో చూడవలెను. మన మనస్సులను, నూతన క్రైస్తవులముగా, ముందుగా క్రీస్తు యేసులో నివసించుటకు ఆలోచించుకొందము. ఇదే చాలా సమయము మరియు క్రమశిక్షణ అవుసరము. దేవా, నీవే నా మనస్సులోనున్న ఆలోచనలను నడిపించుమని అడిగితే మరియు మీ ప్రాచీన అలవాట్లు, ఆశలు తగ్గిపోతే మరియు ఐదు శ్వాసలు ఏది చెబితే అదిచేస్తే, వెంటనే దేవుడు చెప్పినట్లుగా మనస్సు చేయును.

మన ఆత్మద్వారా దేవుని ఆత్మ ⟵ మనస్సు ⟶ ఐదు శ్వాసలు, ప్రాచీన స్వభావము, మరియు సైతాను.

మన మనస్సుపై ప్రభావము

## ప్రశ్నలు మరియు అంశములు :

1. మన మనస్సు మార్చవలెనని అవుసరత ఉన్నాదా?
(రోమా 8:5-7, ఎఫెసీ 2:3, ఎఫెసీ 4:17,18)

2 మార్చవలసిన పరిస్థితులను గూర్చి ఆలోచింతురు, నీవు చేయువాటిని చేయుట ఆలోచించగలవా?

3. దేవుడు మిమ్ములను మార్చుటకు సహాయము చేయునా?
(1 థెస్స 5:23,24)

4. మన జీవితములో దేవుని పరిశుద్ధాత్మ ఆధీనములో నుండుట ప్రాముఖ్యత కలదా?
(రోమా 8:12-14; 1 కొరింది 2:9-16).

ప్రార్థన :

సర్వశక్తుడైన దేవా; నీ పరిశుద్ధాత్మలో నా ఆత్మను నివసింపజేయు చున్నందుకు నీకు వందనములు. నేను ఆలోచించు మార్గములు, చేయుచున్న పనులు అన్నింటిని మార్చవలసిన అవుసరత ఉన్నదని తెలియజేయుటకు ఇచ్చిన తెలివికొరకు వందనములు. నాలో నివసించుచున్న దేవుని పరిశుద్ధాత్మ ఆధానములో ఉన్నందుకు నా జీవితమును నీకిచ్చుచున్నాను. నేను మార్చబడవలెను గనుక నన్ను మార్చుము. ఆపై నేను మరియెక్కువుగా సేవించుచూ, నీ చిత్తాను సారముగా నేను ఉందును. నీవు నన్ను శరీరము, ప్రాణము మరియు ఆత్మలోను ఉంచబడుటకు చేయుము. ఇవి నీ ప్రశస్తమైన నామములో నేను అడుగుచున్నాను. ఆమెన్.